# 8

# అహాబునకివ్వబడిన ఆఖరి అవకాశం

## (1 రాజులు 20)

“ఆఖరి అవకాశం” అంటూ అనేక చోట్ల ప్రకటనలు యివ్వడం మనం చూస్తుంటాం: “గ్యాస్ కంపెనీ వాళ్ళు”; “ఆహార పదార్థాల విక్రయకర్తలు”; మరియు ఏబదిమైళ్ళు ప్రయాణం ఉచితం, లేదా ఫలాని డజ్ కారు కొనడానికి ఇదే చివరి ధర అంటూ, “ఈ సర్కస్ చూడ్డానికి మీకిదే ఆఖరి అవకాశం, ఈ పట్నం నుండి వేరే స్థలానికి సర్కస్ వెళ్ళక ముందే చూడండి” అంటూ ప్రకటనలు గుప్పిస్తుంటారు. అప్పుడప్పుడు యిలాంటి ప్రకటనలు మంచివే, కొన్ని సార్లు ప్రకటనలు చెడ్డవిగా కూడ ఉంటాయి. ఒక సారి నేను నా కుటుంబం ఒక రాష్ట్రంలో నుంచి పయణించాం. ఆ రాష్ట్రంలో పెట్రోలు ధర మిన్నంటుతుంది. మేము ప్రయాణం చేస్తూ ఒక పెట్రోలు బంకు దగ్గరకు చేరుకున్నాం. అక్కడ పెద్దబోర్డు తగిలించి ఉంది. “పెట్రోలు ఒక గ్యాలన్ వెల 1.50 డాలర్లు ఇదే చిట్ట చివరి అవకాశం.” యిక ముందుకు వెళ్ళితే పరిస్థితులెలా ఉంటాయోననుకొని కారు ట్యాంక్ నిండా పెట్రోలు నింపించుకున్నాం. యిక మేము ప్రయాణాన్ని కొనసాగిస్తూ ముందు వెళ్తూ ఆ రాష్ట్రం ఎల్లల దాటి మరో రాష్ట్రంలో ప్రవేశించాం అక్కడ పెట్రోల్ *ధర తక్కువ* అని గ్రహించాం.

కాబట్టి “ఆఖరి అవకాశం” అనే పదాలకు ఒక ప్రత్యేకత ఉండకపోలేదు. కొన్నిసార్లు విమానాలు ఆకాశంలో సముద్రాన్ని దాటి పయనించేటప్పుడు “యిక తిరిగి వెళ్ళే అవకాశం లేదు,” అన్న హెచ్చరికలు చూచి ప్రమాదం పొంచివుందంటూ వెను తిరిగిన సందర్భాలున్నాయి. అంటే వాళ్ళకున్న ఇంధనం సగానికి పైగా ఖర్చయింది కనుక ఏమి చేయగలరు, తిరుగక తప్పదు.

1 రాజులు 20వ అధ్యాయం అహాబుకివ్వబడిన “చివరి అవకాశం” అనే దాన్ని గురించి వివరిస్తుంది. ఈ అధ్యాయంలో దేవుడు అహాబుకు తనను నమ్మదగిన నిజమైన దేవుడనని అతడు గ్రహించడానికి ఒప్పుకోడానికి ఒక అవకాశం తర్వాత మరో అవకాశం యిస్తున్నాడు. ఈ అధ్యాయంలో ఏలీయా కనబడడు. గడచిపోయిన అధ్యాయంలో ఏలీయా అన్నాడు, “యిక చాలు” (1 రాజులు 19:4). ఏలీయా గనుకైతే అహాబుమీద ఆశలు వదలేసుకున్నాడు కాని దేవుడు మాత్రం అలాచేయలేదు. దేవుడతనికి అనేక అవకాశాలిచ్చాడు.

అధ్యాయం 20లో దేవుడు అహాబుతో మరియు ఇశ్రాయేలీయులతో కలిసి పని చేస్తూ వారి ఆద్వర్యంలో ఉత్తర తీరాన ఉన్న, ఇశ్రాయేలీయులను భయకంపితులను చేసిన సిరియాపై రెండు ప్రచండ యుద్ధాలుచేసి గెలిచాడు. యిలా చేయడంలో దేవునికి అనేక గొప్ప ఉద్దేశాలు ఉండియుండవచ్చు. యిలా చేయడం నిబంధన జనాంగమును కాపాడటానికి. ఎందుచేతనంటే వారి ద్వారా మెస్సీయ వస్తాడని ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఇశ్రాయేలీయులను సిరియనులు నాశనం చేసియున్నట్లైయితే దక్షిణ రాజ్యమైన యూదా ఎంతో ప్రమాదంలో యిరుక్కుని

యుండెడిది. ఇక్కడ దేవుని యొక్క జోక్యమునకు గల కారణము గురించి 1 రాజులు 20వ అధ్యాయంలో యివ్వబడింది. ఈ విషయం 13 మరియు 28 వచనాల్లో వ్యక్తం చేయబడి యున్నది:

> ... ప్రవక్తయైన యొకడు ఇశ్రాయేలు రాజైన అహాబునొద్దకు వచ్చి అతనితో ఇట్లనెను – యెహోవా సెలవిచ్చునదేమనగా – ఈ గొప్ప దండంతయు నీవు చూచితివే; నేను యెహోవానని నీవు గ్రహించునట్లు నేడు దానిని నీ చేతికప్పగించెదను.

> అప్పుడు దైవజనుడైన ఒకడు వచ్చి ఇశ్రాయేలు రాజుతో ఇట్లనెను – యెహోవా సెలవిచ్చునదేమనగా – సిరియనులు యెహోవా కొండలకు దేవుడేగాని లోయలకు దేవుడు కాడని అనుకొందురు; అయితే *నేను యెహోవానై యున్నానని మీరు తెలిసికొనునట్లు* ఈ గొప్ప సమూహమంతయు నీ చేతికి అప్పగించెదను. (నొక్కి చెప్పింది నాది.)

ప్రభువు యిలాగు అంటున్నాడు, "బయలు గాని ఆషేరుగాని ప్రభువులు కాదనియు, నేనే ప్రభువనియు, నిజమైన దేవుడననియూ ఏకైక దేవుడననియు మీరు తెలుసుకుంటారు." అహాబు ఇశ్రాయేలీయులు దానికి అర్హులని దేవుడీ విషయంలో జోక్యం చేసుకొనలేదు గాని తన శక్తిని కనబర్చడానికి మాత్రమే దేవుడలా చేశాడు. అహాబు, ఇశ్రాయేలీయులు తనను ప్రభువుగా పూర్తిగా అంగీకరించడానికి దేవుడు అవకాశం ఇచ్చాడు.

మనం ఎంతో "గొప్ప కృప" అంటూ పాడుతుంటాం. ఈ అధ్యాయం కూడ అమోఘమైన దేవుని కృప ఎలాంటిదో అన్న దాన్ని మనముందు ప్రదర్శిస్తుంది. మన దేవుడు దీర్ఘ శాంతముగల దేవుడు. పేతురు ఏమంటున్నాడంటే, "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలనని కోరుచు, ..." (2 పేతురు 3:9). దేవుడెంతో ఓర్పుగల వాడో దీర్ఘ శాంతము గలవాడో ఈ అధ్యాయం మనకు కనబరుస్తుంది.

## అహాబు యొక్క మొదటి అవకాశం (20:1-21)

1 వచనం నుండి 21 వచనం వరకు అహాబు దేవుని నిజమైన దేవునిగా గుర్తించడానికి యివ్వబడిన మొదటి అవకాశాన్ని చూస్తాం (గతంలో అతనికి అనేక అవకాశములు యివ్వబడ్డాయి కూడ).

1 నుండి 12 వచనాలవరకు సిరియ రాజైన బెన్హదదు ఇశ్రాయేలీయులను ఎలా సర్వనాశనం చేయాలనుకున్నాడో అన్న విషయాల వివరణ ఉంది: "తనయొద్ద గుఱ్ఱములను, రథములను సమకూర్చుకొనిన ముప్పది యిద్దరు రాజులుండగా సిరియా రాజైన బెన్హాదదు తన సైన్యమంతటిని సమకూర్చుకొని" (1ఎ వచనం). సిరియా రాజు ముప్పై యిద్దరు సామంత రాజ్యాలతో ఒక సమైక్య సేనాదళాన్ని ఏర్పాటు చేసుకున్నాడు; ఇశ్రాయేలుపై యుద్ధానికి కాలుదువ్వాడు. "అతడు వెళ్లి సమరయను పట్టుకొని దానితో యుద్ధము చేశాడు" (1బి వచనం). యిక్కడ సమరయను ఎంతకాలం ముట్టడించాడో మనకు చెప్పబడలేదు. కాని సిరియా వాళ్ళు "తాత్కాలికంగా కొన్ని గుడారాలను" నిర్మించుకునే సమయంవరకు అని

అర్థము ఉంది (12, 16 వచనాలు). ఏ చిన్న పెద్ద షరతులనైనా అహాబు అంగీకరించేలా చేయగల్గుటకు వీలవునంతగా అతనిని ఎంతగానో లొంగదీసుకొన్నారు.

యిలా పట్టుకోవడంలో ఉన్న ఆంతర్యం గురించిన లోతైన అవగాహన మీకు కలగాలంటే 2 రాజులు 6:24-30లను చూడు. ఇది బెన్హదదు రెండవసారి సమరయను పట్టుకున్న సందర్భం. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రజలు వారి కడుపునింపుకోడానికి నానా చండాలమైన పదార్థాలు తిన్నారు. యిక తల్లులైతే వారి పిల్లలను కోసుకొని తిన్నారు. ఎంత భయంకరం!

తర్వాత బెన్హదదు వద్దకు వర్తమానికులను పంపిస్తూ యిలా అన్నాడు, "అతడు పట్టణమందున్న ఇశ్రాయేలు రాజైన అహాబునొద్దకు దూతలను పంపి - నీ వెండియు నీ బంగారమును నావే; నీ భార్యలలోను నీ పిల్లలలోను సౌందర్యముగలవారు నావారని బెన్హదదు సెలవిచ్చాడు" (2, 3 వచనాలు).

ఇశ్రాయేలీయులంటే ఎంతో ద్వేష భావంతో నిండియుండవచ్చు బెన్హదదు. అతను విజయం దొరకడంతోనే సంతృప్తి చెందలేదు. బలహీనులైన వారి వెంటపడి వారు "మట్టిని తినేటట్లు" చేశాడు, అహాబును, ఇశ్రాయేలీయులను బెన్హదదు చాలా సిగ్గుపరచాడు. అతడు "మీ బంగారము మీ వెండి కావాలి" అనడమే గాక "మీ భార్యలు మీ పిల్లలు" కూడ కావాలి అన్నాడు. ఒక రాజు తన భార్యలను పిల్లలను సైతం వదులుకోవడం అంటే ఎంత భయంకరమైన విషయమో మనం గ్రహించవచ్చు. రాజుయొక్క అంతఃపుర స్త్రీలను అప్పగించడమంటే తన రాజ్యాన్నే ఒకరిచేతుల్లో పెట్టినంతపని. వాస్తవానికి చెప్పాలంటే ఒక రాజనేవాడు తన కుటుంబాన్ని కాపాడుకోడానికి తన ప్రాణాన్నైనా ఇవ్వడానికి వెనుకాడకూడదు.

తనను నీచపరచే ఈ షరతులకు అహాబు ఏమని జవాబిచ్చాడు? ఎంతో భయంతో వణకుతో చలించిపోయిన అహాబు అంగీకరించినట్లుగా[4] యిలా జవాబిచ్చాడు, "నా యేలినవాడైన రాజా, నీవిచ్చిన సెలవుప్రకారము నేనును నాకు కలిగిన సమస్తమును నీ వశముననున్నాయని ప్రత్యుత్తరమిచ్చెను" (4 వచనం).[5] అహాబు భార్యలందరిలోకెల్లా ముఖ్యమైన వ్యక్తి యెజెబెలు. యిక్కడ అహాబు చేసిన తీర్మానం ఆమెనెంత గుండె కోతకు గురిచేసిందో ఊహించుకోండి. ఆమె ఎంత అసంతృప్తితో కృంగిపోయిందో గదా!

యిక్కడ కొన్ని షరతులు విధించడం జరిగింది, ఆ షరతులను అంగీకరించడం కూడ అయింది; యిక అంతటిలో అన్ని విషయాలు పరిష్కారమైయుండెడివి. అహాబును కలవరపెట్టుటకు చేసిన బెన్హదదు ప్రయత్నాలేవీ ఫలించలేదు. అహాబు యింకా తినాల్సినంత మట్టిని తినలేదు. యింకా చాలావుంది అంటూ అతన్ని యిబ్బంది పెట్టడానికి బెన్హదదు నిశ్చయించుకున్నాడు. షరతులను మార్చి వివరణ చేశాడు:

> ఆ దూతలు పోయి ఆ మాట తెలియజేసి తిరిగి వచ్చి - బెన్హదదు ఇట్లు సెలవిచ్చుచున్నాడని తెలియజెప్పిరి - నీవు నీ వెండిని నీ బంగారమును నీ భార్యలను నీ పిల్లలను నాకు అప్పగింపవలెనని నేను నీయొద్దకు నా సేవకులను పంపియున్నాను. రేపు ఈ వేళకు వారు నీ యింటిని నీ సేవకుల యిండ్లను పరిశోధించుదురు; అప్పుడు నీ కంటికి ఏది యింపుగా నుండునో దానిని వారు చేతపట్టుకొని తీసికొని పోవుదురు (5, 6 వచనాలు).

బెన్హదదు యిలా అన్నాడు, "నేను కోరిందల్లా నీవు పంపిస్తావని నాకైతే నమ్మకం లేదు, అందువల్ల స్వయంగా నా సేవకులనే పంపిస్తాను. వాళ్ళు రాజుయొక్క ఖజానానుండి వెండి,

బంగారులాంటి విలువైనవాటినన్నిటిని తీసుకుంటారు, తీసుకుని వస్తారు. వారు పట్టణమంతా సంచరిస్తూ ప్రతి యింటిని సోదా చేసి వారికిష్టమైన ప్రతిదాన్ని తీసుకుంటారు!" వాస్తవానికి ఈ పట్టణానికి పట్టణమే దోచుకోబడుతుంది.

అహాబు బెన్హదదు ఎదుట నిలవగలడా? లేదు, అసలే లేదు. అతడు తన సలహాదారుల భుజాలమీద పడి పడి ఏడ్చినంతపని చేశాడు. అహాబు యిలా అన్నాడు:

> కాగా ఇశ్రాయేలు రాజు దేశపు పెద్దలనందరిని పిలువనంపించి – బెన్హదదు – నీ భార్యలను పిల్లలను వెండి బంగారములను పట్టుకొందునని వర్తమానము పంపగా నేను ఇయ్యనని చెప్పలేదు (7 వచనం).

నేను నా పిల్లలను, పట్టణపు రాజులను అతనికి అప్పగించడానికి ఒప్పుకున్నాను అంటూ వారికి చెబుతూ తన సిగ్గు కనపరచుకున్నాడు. అతని ఆంతర్యంలోని రోదన ఏమంటే "నేనిప్పుడు ఏంచేయాలి?" ఆ పెద్దలు యితర ప్రముఖులు కొంత ధైర్యాన్ని కనబరుస్తూ "నీవతని మాటలు వినవద్దు, దానికి ఒప్పుకోవద్దు" (8 వచనం). అహాబు బెన్హదదునకు తన వ్యతిరేకత కనబర్చుచూ సందేశమును పంపించాడు (9 వచనం).

బెన్హదదు మండిపడినాడు. అతడొక క్రొత్త పన్నాగాన్ని పన్నుతూ సందేశాన్ని పంపి ఇశ్రాయేలీయుల్లో తీవ్ర భయభ్రాంతులను కల్గించాడు: బెన్హదదు మరల అతనియొద్దకు దూతలను పంపి: "నాతోకూడ వచ్చిన వారందరును పిడికెడు ఎత్తికొని పోవుటకు షోమ్రోను యొక్క ధూళి చాలినయెడల దేవతలు నాకు గొప్ప అపాయము కలుగజేయుదురు గాక" (వచనం 10). "నేను ఈ పట్టణాన్ని విడిచిపెడతాను కాని యిప్పుడు కాదు" అంటున్నాడు. అంతేకాక "నేను సమరయను బుగ్గిపాలు చేస్తాను; తర్వాత నా సైనికులు ఆ దుమ్ముధూళిని ఎత్తుకుపోతారు! చివరకు ఒక నలుసైనా అక్కడ మిగలదు!"[6]

అదే సామెతను అహాబు త్రిప్పికొట్టాడు: "తన ఆయుధమును నడుమున బిగించుకొనువాడు దానివిప్పి తీసివేసినవానివలె అతిశయపడకూడదని చెప్పుడనెను" (వచనం 11).[7] అహాబు ఏమంటున్నాడంటే, "నీవు యిష్టానుసారంగా వాగడానికి యిది సమయం కాదు. యుద్ధం అయిన తర్వాత వాగుదువుగాని. యుద్ధానంతరం నీ కవచాన్ని తీసిన *తర్వాతగాని* యింతగర్వంతో మాట్లాడవద్దు." యిది కూడా ఆ సామెతకు సరిపడే అర్థం వస్తుంది. "పొదగబడుచున్న కోడి పిల్లలు బైటకు రాకముందే వాటిని లెక్కపెట్టవద్దు."[8] (యిక్కడ బెన్హదదు అహాబుల వాలకం చూస్తే చిన్నపిల్లలాటలా ఉంది. యిద్దరు ఒకరిమీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు: "మీ అమ్మమ్మ వేసుకునే బూట్లు పాత ఆర్మీ బూటుల్లాగ తూట్లు పడి వుంటాయి!"; "మీ తాతయ్య బొత్తిగా సోయలేకుండ నిద్రపోతుంటాడు!")

> బెన్హదదును ఆ రాజులును గుడారములయందు[9] విందు జరిగించుకొనుచుండగా ఈ ప్రత్యుత్తరము వారికి వచ్చెను గనుక అతడు తన సేవకులను పిలిపించి యుద్ధమునకు సిద్ధపడుడని ఆజ్ఞాపించెను. వారు సన్నద్ధులై పట్టణము ఎదుట నిలిచిరి (12 వచనం).

ఈ సందర్భంలో దేవుడు జోక్యం చేసుకుని అహాబుకు మరొక ఛాన్సు యిచ్చాడు. "యిదిగో ఇశ్రాయేలు రాజైన అహాబును ఒక ప్రవక్త దర్శించాడు" (13ఎ వచనం). ఎవరండీ ఈ ప్రవక్త?

మనకైతే తెలియదు. ఈ ప్రవక్త రాక గురించి ఈ అధ్యాయంలో నాల్గు సార్లు ప్రస్తావించ బడింది (13, 22, 28, 35 వచనాలు). దేవునినుండి పంపబడినవార్త వర్తమానికుల గురించి మూడుసార్లు మూడు సందర్భాల్లో చెప్పబడింది. బహుశ ముగ్గురు వేరు వేరు ప్రవక్తలను దేవుడు అహాబుతో వ్యవహరించడానికి వాడుకున్నాడని ఈ అధ్యాయం చెబుతుంది. అలా అయ్యుంటే వారు ఎక్కడనుండి వచ్చియుంటారు? ఈ చివరి రెండు అధ్యాయాల్లో ఏలీయా తనొక్కడే నిలబడ్డాడని నొక్కి చెబుతున్నాడు (1 రాజులు 18:22; 19:10, 14). కర్మెలు పర్వతంపై ఏలీయా సాధించిన అఖండ విజయం యితర ప్రవక్తలను కూడ ఎంతో ప్రోత్సహించి బలపర్చియుండవచ్చు. అందువల్ల యిప్పటివరకు అజ్ఞాతంలోవున్న ప్రవక్తలు ఈ రోజు ఆ దేశంలోని అవినీతిపై కొరడాను ఝళిపిస్తున్నారు. అంటే ఏలీయా ఒక్కడే తను యిష్టపడినట్లు ఆ దేశాన్ని దేవునివైపుకు మళ్ళించకపోయివుండవచ్చుకాని అతడు తన ప్రవర్తన పనిద్వారా ఎంతో మందిని ప్రోత్సహించడంలో ద్విగుణీకృతుడైనాడు!

కొన్ని సార్లు మనం అనుకున్నది సాధించలేక పోయినప్పుడు మనం ఎంతో నిరుత్సాహ పడతాం. మనం గనుక దేవుని చిత్తాన్ని నెరవేర్చాలనుకుంటే మనం ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. అదేమంటే మనం అనుకున్న ఫలితాలు రానట్లయితే యిక మనమేమి సాధించలేక పోయామని కాదు. మన ప్రయత్నాలనుండి మంచి కలిగేటట్లు దేవుడు చేయగలడు.

అహాబును దర్శించడానికి వచ్చిన ప్రవక్త యిలా అంటున్నాడు, “యెహోవా సెలవిచ్చుచున్నాడు, ‘ఈ గొప్ప దండంతయు నీవు చూచితివా?’ ” (13ఎ వచనం). ఈ ప్రశ్నలో కొంత వ్యంగం కూడ కనిపిస్తుంది. అహాబు అంత సమూహాన్ని చూడకుండ ఎందుకుంటాడు? బహుశ వాళ్ళు ఆస్థలనంతా చుట్టుముట్టియుండవచ్చు. మరి అహాబు ఏ దిక్కుకు చూచినా వాళ్ళు అతనికి ఖచ్చితంగా కనబడియుండేవాళ్ళు! అప్పుడు దేవుని యొక్క సందేశం అతని యొక్క ఉద్దేశాన్ని వివరించింది: “నేను యెహోవానని నీవు గ్రహించునట్లు నేడు వారిని నీచేతికి అప్పగించెదను” (13బి వచనం). బయలు వారిని రక్షించడంలో విఫలులైనాడు. ఈ పట్టణాన్ని పట్టుకోవడం ప్రారంభించినప్పటినుండి బయలుకు అషేరాకు ఎన్ని వేలాది వేల బలులు అర్పించినారో మనం ఊహించుకోవచ్చు. ఈ బలులన్ని వారికేమి సహాయం చేయలేదు. వాళ్ళకు ఎక్కడలేని నిరుత్సాహం ఆవరించింది. “నీవలా నిల్చుండి నేనేమి చేయగలనో చూడుము. నిజమైన ప్రభువెవరో మీరే తెలుసుకుంటారు.”

“ఎవరిచేత” అహాబు అడిగినాడు? (14ఎ). “ఎవరి ద్వారా నీవు మమ్మల్ని విడిపిస్తావ్”? అహాబు అచ్చెరువు చెందుచున్నాడు, “నీవు గొప్ప సైన్యాన్ని పిలువడానికి సంసిద్ధంగా ఉన్నావా? నీవు కత్తిదూసిన దూతాళి సైన్యసమూహాన్ని అగ్ని గంధకాలతో దిగివచ్చునట్లు చేయుదువా? ఈ పట్టణాన్ని చుట్టుముట్టిన ఈ గొప్ప శక్తి సామర్థ్యాలు గల సైన్యాన్ని లొంగదీసుకోగల గొప్ప సత్తాగల మరో సమూహాన్ని నీవేమైన చంపించగలవా?”

యిక్కడ ప్రవక్త ప్రభువు తనకిచ్చిన సమాధానాన్ని యిస్తున్నాడు: “రాజ్యాధిపతులలో ఉన్న యౌవనులచేత జరుగునని యెహోవా సెలవిచ్చుచున్నాడని” చెప్పెను (14బి వచనం). యిక్కడ యౌవ్వనులు అంటే అర్థమేమంటే వారు ఆ యా సామంత రాజులక్రింద పనిచేసేవారు అని అంతేగాని వారు యుద్ధానికి ఆరితేరిన యోధులు కాదు, వాళ్ళ యింట్లో ఆ యౌవ్వనులు చేసే పాత్రల్లు, తర్వాతి వచనంలో ఈ యౌవ్వనస్థులు 232 మంది అని వ్రాయబడింది. దేవుడు

విజయం సాధించడానికంటూ యింత పెద్దగుంపును వాడుకునే అవసరం లేదు. దేవుడు గిద్యోనుకు స్పష్టం చేసినట్లు అహాబు కూడ తెలుసుకోవాలని, అంటే యుద్ధంలో గెలవడం నిపుణతవలన కాదుగాని కేవలం దేవుని శక్తివలననే అని (చూడు న్యాయాధిపతులు 7:2; 1 కొరింథీయులకు 1:27, 29).

అప్పుడు అహాబు, "యుద్ధమును ఎవరు ఆరంభించేయవలెను?" (14సి వచనం). "ఎవరు ముందు శ్రద్ధ తీసుకుంటారు" అని అడిగాడు. వెంటనే ఈ దేవుని వర్తమానికుడు, "నీవే" అంటూ అహాబును ఆశ్చర్యానికి గురిచేశాడు (వచనం 14డి)!

ఈ 232 మంది యువకులతో 7,000 మంది చిన్న సైన్యం యుద్ధానికి సన్నద్ధమైంది (15 వచనం). వీళ్ళంతా బహుశ ఆ బయలుకు మొక్కని 7,000 మంది కాదుగదా (1 రాజులు 19:18)? అయితే అయ్యుండవచ్చు, మనకు తెలియదు.

అంతా సంసిద్ధమైనప్పుడు, ఈ 232 మంది సమరయ పట్టణంనుండి బైటకు వెళ్ళిపోయారు. బహుశ యింతకంటె పనికిమాలిన సైనికులు ఎక్కడావుండరనుకుంటా.

> మధ్యాహ్నమందు వీరు బయలుదేరగా [బెన్హదదుకు సాధారణంగా అది విశ్రాంతి సమయం][10] అతనికి సహకారులైన ఆ ముప్పది ఇద్దరు రాజులును గుడారములలో త్రాగి మత్తులై[11] యుండిరి. రాజ్యాధిపతులలోనున్న ఆ యౌవనులు ముందుగా బయలుదేరినప్పుడు సంగతి తెలిసికొనుటకై బెన్హదదు కొందరిని పంపెను (16, 17ఎ వచనాలు).

ఆ కొద్ది గుంపు అతని స్థావరానికి వస్తున్నట్టు బెన్హదదుకు వర్తమానం వచ్చింది. "బెన్హదదు కొందరు యోధులను పంపించాడు" (17బి వచనం, RSV). ఈ యోధులు వారి నివేదికతో తిరిగి వచ్చారు: "షోమ్రోనులోనుండి కొందరు వచ్చియున్నారు" (17సి వచనం). మత్తుడైయున్న బెన్హదదు యిలాగు సెలవిచ్చాడు: "వారు సమాధానముగా వచ్చినను యుద్ధము చేయవచ్చినను వారిని సజీవులుగా పట్టుకొనిరండని ఆజ్ఞాపించెను" (18 వచనం).

వారిని సజీవులుగా పట్టడానికి బెన్హదదు ఎందుకు నిర్ణయించాడు? వారిని శోధించి, హింసించడం తను స్వయంగా చూడాలని బహుశ కోరుకొనియుంటాడు. అతనికిగల కారణాలు ఏమైన అయుండవచ్చు, అవి ఎంతో అనాగరికం, అవివేకమైనవి. ఎందుచేతనంటే శాంతి దూతలుగా రాయభారానికి వచ్చినవారిని మంచి ప్రతినిధులుగా పరామర్శించాలి గాని వారిని బంధీలుగా పట్టకూడదు. ఆజ్ఞలు కూడ అవివేకమైనవి, ఎందుకనగా, మనుష్యులు యుద్ధానికి వచ్చినవారైతే, బెన్హదదు అతని సమర యోధులను అసాధ్య పరిస్థితిలో ఉంచి వారి పై భారము మోపేవాడు. అతను ఆజ్ఞ యిచ్చిన వెంటనే దానికి వారు శిరసావహించాల్సి వచ్చింది. లేనట్లయితే వారి శిరస్సులే ఎగిరి పోతాయని భయపెట్టాడతడు. మరి ఆ యువకుల్ని సజీవులుగా ఎలా పట్టుకోగలరు? వారిని చంపుతామని భయపెడుతూ బాణాలను వారిపై గురిపెట్టలేరు, బల్లెములను విసరలేరు, కత్తులు ఝుళిపించలేరు. కత్తులు ఒరలోనుండి బైటకు లాగనూలేరు. లేదా వారిని భయకంపితుల్ని చేయవలెననే ప్రయత్నంలో వారిని కఠినంగా ఒక దెబ్బ కొట్టలేరు, కొడితే ఏమో చేస్తారని భయం. వారు చేయగలిగిందల్లా ఏమిటంటే, వారు సైన్యం యొక్క సంఖ్యాబలాన్ని శక్తి సామర్థ్యాలను చూపిస్తు వారిని లొంగదీసుకోవాలి. లేదా ఆ యువకులు ఎదురు తిరిగి మీద పడి కొడుతున్నా సహించుకోనైనా సహించుకోవాలి తప్పదుమరి. (ఉదాహరణకు నా విషయంలోనైతే నేనేం చేస్తానంటే నా శత్రువులు నాకు హాని

చేయని స్థితిలో నిస్సహాయులుగా ఉన్నారంటే వారిపై ఎంత విగ్రవీగుతానో చెప్పలేను!)

యిక 20వ వచనం ఫలితాల గురించి ఏమి చెబుతుందంటే: "ప్రతివాడు తన్ను (ఇశ్రాయేలీయులు) ఎదిరించినవానిని చంపగా"[12] అనివుంది. 7,000 మంది సైన్యం వారిననుసరించి యుద్ధానికి దిగారు (19 వచనం). తర్వాత కలహము ప్రారంభమయింది: "ప్రతివాడు తన్ను ఎదిరించిన వానిని చంపగా సిరియనులు పారిపోయిరి. ఇశ్రాయేలువారు వారిని తరుముచుండగా సిరియా రాజైన బెన్హదదు గుఱ్ఱమెక్కి రౌతులతోగూడ తప్పించుకొని పోయెను"[13] (20 వచనం).

మరి యింతా జరుగుతుంటే అహాబు ఎక్కడున్నాడు? పట్టణంలో హాయిగావున్నాడా! అతడు బైటకు వెళ్ళి రణరంగంలో దిగాడు! "అంతట ఇశ్రాయేలు రాజు బయలుదేరి గుఱ్ఱములను రథములను ఓడించి సిరియనులను బహుగా హతము చేసెను" (21 వచనం).

అంతా దేవుడు చెప్పినట్లే జరిగింది! పరిస్థితి చేయిజారిపోతుందని అనిపించినప్పటికి, వారు శత్రుబారినుండి విడిపించబడినారు, అఖండ విజయాన్ని యెహోవా హస్తముల ద్వారా సంపాదించుకోగల్గినారు – అదంతా ఆ 232 యువకులను వినియోగించుకొనుటవల్ల మాత్రమే. యిక తరువాతి వచనాలను మనం చదువవలసియున్నది: "అప్పుడు అహాబు సమరయ పట్టణమునకు వచ్చి యెహోవాయే దేవుడు అని చాటుచు దేశంలోని ప్రజలంతా పశ్చాత్తాప్తులు కావాలంటూ వారందరిని నడిపించడంలో నిమగ్నమైనాడు." గొప్ప విచారకరమైన విషయమేమంటే అలాంటి వచనమేమియు లేదు. యింత గొప్ప విజయం ద్వారా అహాబులో ఎటువంటి స్పందన లేదు అని మనం చెప్పక తప్పదు.

ఒక్క అవకాశం చేయిజారిపోయింది. అతనికి యికరెండు మాత్రమే మిగిలియున్నాయి.

## అహాబు యొక్క రెండవ అవకాశం (20:22-30)

వారు ఎన్నడు సంపాదించలేం అనుకున్న విజయాన్ని బట్టి ఇశ్రాయేలీయులు ఒక ప్రక్క పండగ జరిగించుకుంటువుంటే, ప్రవక్త[14] వచ్చి అహాబుతో ఏడాదినాటికి సిరియా రాజు నీ మీదికి మరల వచ్చును జాగ్రత్త అంటూ హెచ్చరించాడు (22 వచనం), అతని సలహా "సిద్ధంగావుండు"[15] అన్నట్లుంది.

అది కూడ ఒకందుకు వాస్తవమే, కఠినుడైన బెన్హదదు అతని సలహాదారులు యిప్పటికే వారి సమాలోచనలు శిఖరాగ్ర సమావేశాలు మొదలు పెట్టేసరికి ఇశ్రాయేలీయులను ఎలా దెబ్బ తీయాలో అని కుట్రపన్నుతున్నారు.

> అయితే సిరియా రాజు సేవకులు అతనితో ఈలాగు మనవి చేసిరి – వారి దేవతలు కొండదేవతలు గనుక వారు మనకంటె బలవంతులైరి. అయితే మనము మైదానమందు వారితో యుద్ధము చేసిన యెడల నిశ్చయముగా వారిని గెలుచుదుము. … నీవు పోగొట్టుకొనిన బలము ఎంతో అంత బలమును, గుఱ్ఱములకు గుఱ్ఱములను రథములకు రథములను లెక్కించి పోగుచేయుము; అప్పుడు మనము మైదానమునందు వారితో యుద్ధము చేసినయెడల అవశ్యముగా మనము వారిని గెలుచుదమని మనవి చేయగా అతడు వారు చెప్పిన మాట విని ఆ ప్రకారము చేసెను (23, 25 వచనాలు).[16]

"ఏ సందేహం లేదు వాళ్ళపై తప్పక దెబ్బతీయగలం, ఓడించగలం కూడ," అంటూ బెన్హదదు

సలహాదారులంటున్నారు (25 వచనం, LB).

ఈ విషయంలో ఒక వేదాంతపరమైన సలహా యివ్వబడింది, అది ఎంతైనా అనుసరణీయమైంది కూడ. ఈ అన్య దేవుళ్ళందరూ సరిహద్దుల దేవుళ్ళు అని పిలువబడుచున్నారు. ఇశ్రాయేలు యొక్క రాజధాని సమరయ కొండల మీద కట్టబడింది; సిరియా రాజధాని దమస్కు సమభూమిపై నిర్మితమైనది. యిక్కడ సిరియా దేశస్థులు తమ తమ దేవుళ్ళు చదునైన తీర దేవుళ్ళనియు ఇశ్రాయేలు దేవుళ్ళు కొండలపై దేవుళ్ళని సిరియనులు సహజంగా అభిప్రాయం కలిగియున్నారు. బహుశ, ఈ కపట సలహాదారులు కూడ మరిమరి సముచిత సలహాలందించడంలో కొన్ని ఆచరణాత్మకమైన కారణాలు కలిగియుండవచ్చును: సిరియా వారి ఆయుధ శాలలో అతి ప్రాముఖ్యమైనవి వారి రథాలు, భూమిపై నిపుణంగా సమరం చేయడానికి సర్వసామర్థ్యాలు కలిగియున్నవి మరియు ఇశ్రాయేలీయులైతే ఎగుడుదిగుడు కొండలు గల దేశములో గొరిల్లా యుద్ధ విధానాన్ని ఉపయోగించేవారు గనుక వీరికి పల్లపు నేలపై బహిరంగంగా పోరాడడంలో కొంత యిబ్బందిగా ఉండేది.

మరుసటి సంవత్సరం రానే వచ్చింది బెన్హదదు తన సైన్యాలను ఇశ్రాయేలు పైకి పంపించాడు. ఆ సైన్యమంతా సమభూమిపై సమరానికి సన్నద్ధమైంది (26 వచనం).[17] అహాబు తన సైన్యాన్ని సమకూర్చి అప్రమతం చేసి సిరియనుల మీదికి లంఘించాడు; “ఇశ్రాయేలు వారందరును పోగుచేయబడి సిద్ధమై వారిని ఎదిరింప బయలుదేరిరి. ఇశ్రాయేలు వారు మేకపిల్లల మందలు రెంటివలె వారియెదుట దిగియుండిరి, గాని దేశము సిరియనులచేత కప్పబడియుండెను” (27 వచనం). పరిస్థితిని చూస్తే విజయంలభించే రీతిగాలేనే లేదు. మరొకసారి దేవుడే జోక్యం చేస్తున్నాడు.

> అప్పుడు దైవజనుడైన[18] యొకడు వచ్చి ఇశ్రాయేలు రాజుతో ఇట్లనెను – యెహోవా సెలవిచ్చినదేమనగా – సిరియనులు యెహోవా కొండలకు దేవుడే గాని లోయలకు దేవుడు కాడని అనుకొందురు; అయితే నేను యెహోవానైయున్నానని మీరు తెలిసికొనునట్లు ఈ గొప్ప సమూహమంతయు నీ చేతికి అప్పగించెదను (28 వచనం).

దేవుడు కేవలం తన ప్రజలను కాపాడుకొని బ్రతికించాలనేదే కాదు; యిక్కడ ఆయన ఘనతను నిలబెట్టుకోడానికి పరీక్షా సమయం కూడ. సిరియనులు ఆయనను ఏదో ఒక ప్రాంతీయ దేవుడేనా అని నిందించుచున్నారు. ఇప్పుడాయన తాను నిజ దేవునిగా మాత్రమే నిరూపించుకొనుట మాత్రమే కాదు, ఆయన సమస్త విశ్వానికే దేవుడనని తన్ను తాను మహిమ పర్చుకొనవలసి ఉంది! దేవుడు తాను సర్వశక్తిమంతుడని, సర్వాంతర్యామియు అంటూ నిరూపించుకొనుట యిప్పుడు అహాబుకు రెండవ అవకాశానికి దారితీస్తుంది.

యిక్కడ ఈ సైన్యం ఎంతమంది అన్న విషయం ఈ పాఠ్యభాగంలో మనం చూచినట్లయితే ఈ యుద్ధంలో గెలవాలంటే పూర్తిగా దేవుని శక్తిమీద ఆధారపడవలసిందేనని గ్రహించగలం. “వడిగలవారు పరుగులో గెలవరు; బలముగలవారు యుద్ధమునందు విజయమొందరు” (ప్రసంగి 9:11). అంతేకాదు, “యుద్ధము యెహోవాదే” (1 సమూయేలు 17:47). మరియు కీర్తనలు 24:8 ఈ సత్యాన్ని ప్రదర్శించాలి: “మహిమగల యీ రాజు ఎవడు? బలశౌర్యములుగల యెహోవా యుద్ధశూరుడైన యెహోవా.”

20వ అధ్యాయంలోని చివరి వచనాలు సిరియా వారిపై ఇశ్రాయేలీయుల విజయాన్ని

తెలియజేస్తాయి. ఒకే ఒక్క రోజులో ఈ కొద్దిమంది ఇశ్రాయేలీయులు 100,000 (ఒక లక్షమంది) సిరియావారి కాల్బలాన్ని ఊచకోత కోశారు (29 వచనం). యిక మిగతా సిరియన్లు పట్టణంలోకి పారిపోయారు. కాని వారు అక్కడ మరణం తప్పించుకొనలేరు. అక్కడ పట్టణపు ప్రాకారపు గోడ వారి మీద కూలింది. వీరు మొత్తం 27,000. వీరిలో కొందరు చచ్చారు కొందరు క్షతగాత్రులయ్యారు.[19] ఈ పట్టబడిన పట్టణంలోని ఒక యింటిలోని మూలగదిలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ముడుచుకొని యున్నాడు బెన్హదదు (30 వచనం). దేవుడు శత్రువును అహాబు హస్తాలకు అప్పగించాడు ఎంత ఆశ్చర్యం కదూ!

మరో అద్భుతమైన విజయం దేవుని హస్తం ద్వారా లభ్యమయింది! మరలా మనం ఆ భాగాన్ని చదవవలసి ఉంది, "సిరియా వారిపై అసంభవమైన యుద్ధాలను సంభవం చేసి తనకు దేవుడనుగ్రహించిన ఆ రెండు అఖండ విజయాలను బట్టి కృతజ్ఞతాభావంతో చలించి పోయిన అహాబు మోకాళ్ళ మట్టుకు వంగి యెహోవాయే నిజమైన జీవముగల దేవుడు అంటూ అంగీకారంతో ప్రణమిల్లాడు." అంటే యిలాంటి వచనమేమి లేదండోయ్.

దేవుడు ఒక్కొక్కరి జీవితాల్లో ఎలా పనిచేస్తాడో చూస్తుంటే ఆశ్చర్యంగా లేదూ? అయినా కొందరు ఆయనను ఎరుగనట్లు ఉంటారు? సరే, ఆ రెండవ ఛాన్స్ (అవకాశం) కూడ చెయిజారి పోయింది. యింకా ఒకే ఒక చాన్స్ ఉందిమరి.

## అహాబు యొక్క చివరి అవకాశం (20:30-43)

దేవుడెంతో కరుణామయుడు! అహాబుకు మరో అవకాశం కూడ యిచ్చాడు.

బెన్హదదు పిరికిపందలా దాగియుంటే అతని సలహాదార్లు మరొక వ్యూహాన్ని, అతనికి సలహాయిస్తున్నారు:

> అతని సేవకులు – ఇశ్రాయేలు వారి రాజులు దయాపరులని మేము వింటిమి గనుక నీకు అనుకూలమైనయెడల మేము నడుమునకు గోనెలు కట్టుకొని తలమీద త్రాళ్లు వేసికొని ఇశ్రాయేలు రాజునొద్దకు పోవుదుము; అతడు నీ ప్రాణమును రక్షించునేమో అని రాజుతో అనగా రాజు అందుకు సమ్మతించెను (31 వచనం).

నడుముకు గోనెపట్ట కట్టుకోవడం అనేది దుఃఖానికి పశ్చాత్తాపానికి గుర్తు. యిక మనం ఈ తలమీద త్రాళ్లు గురించి ఆలోచించాల్సి ఉంది. బహుశ వాళ్ళూ మెడకు ఉచ్చు బిగించుకొని అహాబు సన్నిధిలోనికి వెళ్ళవలెనని ప్రయత్నిస్తూ ఉండవచ్చు,[20] అంటే, "అయ్యా నీ దయా కనికరాల మీద మేము ఆధారపడియున్నాము ప్రస్తుతం నీవు మా పట్ల నీ యిష్టానుసారంగా చేయడానికి నీ హస్తాల్లో నిక్షేపంగా ఉన్నాము. నీవు మమ్మల్ని చంపుతావో వదిలివేస్తావో అది నీ యిష్టం" అన్నట్లుంది.

బెన్హదదు ఈ సేవకుల మాట ఎందుకు వినవలసి వచ్చిందో నాకైతే ఎలాంటి నిశ్చయతలేదు. వీళ్ళంతా, "నీవు పోరాడుము నిలిచి పోరాడుము తప్పక గెలుస్తావు"! అని సలహాయిచ్చిన ఆ మొదటి సలహాదారులై యుండియుండవచ్చు. ఏదైతేనేం అతను మాత్రం వారి సలహాలు విన్నాడు. అతడు మొదట అహాబు వద్దకు తన సేవకులను పంపించాడు, వారు గోనె పట్టలుకట్టుకొని తలమీద త్రాళ్లు వేసుకొని అతనిని ఎదుర్కొన్నారు. వాళ్ళు అహాబుతో యిలా అన్నారు, "నీ దాసుడైన బెన్హదదు – 'దయచేసి నన్ను బ్రదుకనిమ్మని'

మనవి చేయుటకై మమ్మును పంపెనని చెప్పగా" (32ఎ వచనం). ఆహా! ఆ రాజు మాటల్లో ఎంత తేడా కనిపిస్తుందో చూచారా "నిన్ను నేలకలిపిస్తాం" నంటూ ప్రగల్భాలు పలికినవాడు యిప్పుడు "నాకు క్షమా భిక్ష పెట్టి నన్ను బతకనీ" అంటున్నాడు.

ఈ మాటలు వింటున్న అహాబుకు బెన్హదదు ఆనరమేధంనుండి చావకుండ తప్పించుకున్నాడనడం ఎంతో ఆశ్చర్యం కలిగించింది. "అతను యింకా బ్రతికేవున్నాడు" (32 వచనం) అని అడిగాడు. అప్పుడు ఇశ్రాయేలు రాజు నోటనుండి అచ్చెరవు గొలిపే కధనం బయలువెడలింది "అతడు నా సోదరుడు" (32బి వచనం). వాస్తవానికి బెన్హదదును గూర్చి మనం ఆలోచిస్తే అతను ఇశ్రాయేలీయులను ద్వేషించినవాడు. ఇశ్రాయేలు రాజధాని నగరాన్ని తుత్తునియలుగా చేసి దుమ్ముకు దుమ్ము మట్టికి మట్టిగా సర్వనాశనం గావిస్తానని బెదరించిన బేతాళుడు, రెండవమారు ఇశ్రాయేలును మరలా నాశనం చేయడానికి వచ్చినవాడు. యిలాంటి వానిని పట్టుకొని అహాబు "నా సహోదరుడు" అంటున్నాడు.

బెన్హదదును సోదరుడు అనడానికి అహాబునకుగల కారణమేంటో తెలియదు. 34వ వచనం చూస్తే కొన్ని సంవత్సరాలకు పూర్వం అహాబు తండ్రి బెన్హదదు తండ్రి, వారిరువురి మధ్య ఒక నిబంధన చేసుకున్నారు, బహుశ అహాబు ఆ విషయం మనసులో ఉంచుకొని యిలా అంటున్నాడేమో. బెన్హదదు పూర్తిగా ఓడించబడినప్పటికి, అహాబు అతని ద్వారా కించపరచబడుచున్నప్పటికి, యిక్కడ బెన్హదదు యొక్క మంచితనం[21] అభిమానం కావాలని కోరుకుంటున్నాడు. యిక్కడ అహాబు ఎంతో కపటోపాయంగా వ్యవహరిస్తూ పరిస్థితిని మొత్తానికి తన స్వలాభంకోసం తనవైపుకు మళ్ళించుకోవాలని పన్నాగం పన్నుతున్నాడు. అహాబుకున్న కారణమేదైనా సరేగాని అతడన్న మాటలు పనికి మాలినవి అవి ఆర్ధికపరమైనవి కానివ్వండి ఆత్మీయపరమైనవి కానియ్యండి అని అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపర్చుచున్నాడు. నా స్నేహితుడు యిక్కడ బర్టన్ కాఫ్మేన్ అనే చరిత్రకారుడు తన నోట్సులో యిలా వ్రాసుకున్నాడు: "అహాబు ఒక విజయవంతునిగా తనకు రావలసిన వాటాను తాను నిరాకరించాడు; తర్వాత ప్రవక్త కూడ యిలా చెప్పియుండవచ్చు, అతడు తన ప్రాణాలను కాపాడుకుంటూ బైటపడ్డాడు"[22] అని.

సహించుట అనేదాన్ని మనం అనుభవిస్తూ అనుసరిస్తూన్న రోజుల్లో, అహాబు అన్నమాటలు ఎంతైనా సబబైనదని, వాస్తవమైనదని మనకు అనిపిస్తుంది. కాని దేవుని ప్రజలనే పూర్తిగా ద్వంసం చేయాలన్న దుష్ట భావనగలవాడిని "సోదరుడు" అని అంగీకరించడంకంటె అవివేకమైనది.

యిక్కడ బెన్హదదు మనుష్యులు "సోదరుడు" అనేదానికి బాగా స్పందించారు. అది వారికి బాగా దొరికింది. అప్పట్నుంచి "నీ సోదరుడు బెన్హదదు" అంటూ అరుస్తూ తలలాడిస్తూ చురుగ్గా వ్యవహరిస్తున్నారు (33ఎ వచనం). బెన్హదదును తీసుకొనిరావలసిందిగా అహాబు ఒక రథాన్ని పంపించాడు (33బి వచనం), అంటే అది ఒక గౌరవప్రదమైన సూచనగా ఉంటుంది. ఆ మనుష్యునికి వసతి ఏర్పాటు చేయడానికి అహాబు వెళ్లినాడు. దీన్నంతా చూస్తుంటే ఏమనిపిస్తుందంటే బెన్హదదు గెల్చినాడు అహాబు ఓడిపోయాడనిపిస్తుంది.

ఇశ్రాయేలీయులకు సంబంధించిన అనేక పట్టణాలను ఎలాగైనా తిరిగి యిచ్చివేస్తానంటూ బెన్హదదు అహాబుతో ఒక అర్థంలేని ఒప్పందం చేశాడు,[23] అంతేగాక వాణిజ్యానికోసం దమస్కు జిల్లాను[24] పునర్నిమించుకోవచ్చని అనుమతియిస్తానన్నాడు (34బి వచనం). ఇదంతా ఒక

వాణిజ్య ఒప్పందంలా ఉందిగాని అది ఎలాంటి షరతులేకుండ లొంగి పోవడంలా లేదు!

దీన్నంతా చూస్తుంటే, ఈ చెత్తాచెదారపు ఒప్పందాలు నియమ నిబంధనలు బెన్హదదు చేసినదంతయూ చూసి అహాబు ఎక్కడలేని ఉత్సాహంతో పూగిపోయాడు. అతడు చెప్పినదానికెల్లా తలూపి, సిరియా రాజుతో ఒప్పందం చేశాడు, యిక యింటికి వెళ్ళిరావచ్చు అంటూ అనుమతి యిచ్చాడు (34బి వచనం). అహాబు సైన్యం కొన్నివేల పిచ్చి కుక్కలను పిచ్చి పిచ్చిగా చంపేశారు. యిక అహాబు వారిని మరలా - మరలా వెళ్లి చంపండి అంటూ పంపివేశాడు![25]

ఈ లేఖన భాగంలో అహాబు ఒక మంచి వ్యక్తిగా కనబరచబడ్డాడు. దీన్ని ఆసరాగ తీసుకొని ఈ భాగాన్నే చాలా మంది తరుచుగా చూపుతుంటారు. 42వ వచనం ఈ విషయాన్ని పూర్తిగా వివరిస్తుంది. ఏదైతేనేమి, అహాబుకు అది చిట్టచివరి అవకాశం దాన్ని కూడ అతడు చేతులారా పోగొట్టుకున్నాడు. ఈ సంఘటనలోకూడ అహాబు చేసిన తప్పు ఏమిటో గమనించండి:

మొదటిగా, అతడు దైవ చిత్తాన్ని తెలుసుకోడానికి దేవుని దగ్గరకు వెళ్లలేదు. ఇది యెహోవా చేసిన యుద్ధము కాని అతనిది కాదు. అది అహాబు అతని సైన్యం సాధించిన విజయం కాదు గాని కేవలం ప్రభువు శక్తివల్ల మాత్రమే. అహాబు చివరి వరకు పిరికిపందలా వ్యవహరించాడు, కాని విజయం సాధించడం కోసం అతడు చేసిందేమి లేదు. అతను చేయవలసిన ఒక చిన్న విషయమేమై ఉందంటే ప్రభువును సమీపించి చివరిలో ఏం చేయాలి మీ హృదయ వాంఛ ఏంటి ప్రభువా అని అడిగియుండవలసింది, అలాచేయలేదు (నోట్ 1 రాజులు 22:5, 8).

రెండవదిగా, అతడు గత అనుభవాలనుండి నేర్చుకున్నదేదియు లేదు. దేవుడెప్పుడు ఇశ్రాయేలీయులకు శత్రువులైన వారిని సంహరించండి సంహరించండి అంటూ ఆజ్ఞలు జారీచేయడం సహజంగా జరుగుతునే ఉంది. అది క్రొత్త కాదు. అగగు అనే శత్రువుని సంహరించమని సౌలుకు దేవుడు ఆజ్ఞాపించియున్నాడు (1 సమూయేలు 15). ఐతే సౌలు తన స్వంత లాభంకోసం[26] అగగును చంపకుండ విడిచిపెట్టాడు. తర్వాత దాని నష్టాల పర్యవసానాన్ని అనుభవించాడు. యిక్కడ అహాబు కూడ సౌలు అడుగుజాడల్లో నడిచాడు.[27]

మూడవదిగా, అహాబు ఇశ్రాయేలీయుల శత్రువుతో ఒప్పందాలు చేశాడు. అన్యులతో ఎలాంటి ఒప్పందాలు, నిబంధనలు చేయవద్దంటూ దేవుని ధర్మశాస్త్రం బోధిస్తుంది.

నాల్గవదిగా, శత్రువుల పట్ల ఉదార భావాన్ని చూపిస్తూ ప్రత్యర్థుల మీద దెబ్బ కొట్టాడు. దేవుని ప్రజలకు శత్రువులనబడిన వారిని సైతం అవలీలగా విడిచిపెట్టాడు - దాని అర్థం వారు మరలా వెళ్లి దేవుని ప్రజల మధ్య అలజడి రేపి అపాయం కలిగించాలనే కదా. యిక్కడ నేను 2 సమూయేలు 6వ అధ్యాయం గురించి మరియు బెన్హదదు సేనలు సమరయ మీద దండెత్తి హస్తగతం చేసుకోవడం తర్వాత జరిగిన హింసాకాండను గురించి మీ గమనాన్ని మళ్ళిస్తున్నాను (24-31 వచనాలు). దేవుడు బెన్హదదును అహాబు చేతులకప్పగించి వాడికో పాఠం నేర్పాలి అని ఉద్దేశిస్తే, అహాబు అతణ్ణి గౌరవప్రదంగా విడిచిపెట్టాడు. దానికి తోడు "సోదరుడా" అంటూ అతనికి వినబడేలా చెవుల్లో స్నేహ మంత్రం ఊదాడు.

అహాబుకు ఈ మూడవ - అఖరి అవకాశం - యివ్వబడింది. యిక దేవుడు అతనికి ఏ అవకాశం యివ్వనే యివ్వడు.

మరొక ప్రవక్త రంగంలోకి అడుగుపెట్టడానికి ఎంతోకాలం పట్టలేదు.[28] దేవునినుండి

అతనికి అందిన సూచనల మేర అహాబు రాజు కోసం రాజ మార్గం ప్రక్కనే వేచియున్నాడు. ఈ ప్రవక్తను గూర్చి రాజుకు ముఖ పరిచయం మాత్రమే (41 వచనం). ఎవరూ తనను గుర్తు పట్టకుండ ఆ ప్రవక్త తన కళ్ళకు[29] గంతలు కట్టుకున్నాడు. అంటే యుద్ధంలో తనేదో గాయపడినట్టు.[30] అహాబు ఆ మార్గం గుండా వెళుతుంటే, ఆ ప్రవక్త ఎలుగెత్తి యిలా అన్నాడు:

> రాజు వచ్చుట చూచి బిగ్గరగా రాజుతో ఈలాగు మనవి చేసికొనెను – నీ దాసుడనైన నేను యుద్ధములోనికి పోయియుండగా ఇదిగో ఒకడు ఇటు తిరిగి ఒక మనుష్యుని నాయొద్దకు తోడుకొని వచ్చి యీ మనుష్యుని కనిపెట్టుము; ఏ విధముగానైనను వాడు తప్పించుకొని పోయినయెడల వాని ప్రాణమునకు మారుగా నీ ప్రాణము పోవును; లేదా నీవు రెండు మణుగుల వెండిని ఇయ్యవలెననెను. అయితే నీ దాసుడనైన నేను పనిమీద అక్కడక్కడ తిరుగుచుండగా వాడు కనబడకపోయెను (39, 40ఎ వచనాలు).

అహాబుకు ఈ విషయం తెలియనే తెలియదు, కాని యిక్కడ నాతాను దావీదుల[31] కథలాంటి కథను ఉపమాన రీతిగా ప్రవక్త మాట్లాడుచున్నాడు. నాతాను కథ అంటే చిన్న గొఱ్ఱెపిల్లను చంపిన విధానంలో దావీదు ఉరియాకు చేసిన అన్యాయానికి సంబంధించింది. ఇక్కడ ప్రవక్త 1 రాజులు 20లో చెబుతున్న కథ ఒక ఖైదీని పోగొట్టుకోవడం గురించినది. అంటే బెన్హదదుపట్ల అహాబు చేసిందీ అలానే ఉంది.

రాజులు కూడ న్యాయవాదులుగా వ్యవహరించడానికి అనేక సార్లు పిలువబడుచుంటారు. అది అహాబుకు చాలాచులకనైపోయింది. అందుకే అతడిలా చూచాయగా అంటున్నాడు, "నీకు నీవే తీర్పు తీర్చుకొంటివి గనుక నీవు చెప్పినట్టుగానే నీకు జరుగును" (40బి వచనం). యిక్కడ ప్రవక్త కథ ప్రకారం చూచినట్లయితే శత్రువును విడిచిపెట్టినందుకు అతడు ఒక తలాంతు వెండినైనా నష్టపరిహారం చెల్లించాలి లేదా చావనైనా చావాలి. యిక మార్గమేమియు లేనందువల్ల ప్రతి సైనికుడు ఒక్కొక్క తలాంతు వెండి (దాదాబు 75 పౌనుల వెండి లోహము!), తీసుకొని రావలసి వచ్చింది, అహాబు మాటంటే అది ఒక మరణ శాసనమంత శక్తివంతమైనది!

అహాబు భవన కాపలాదార్లు ఆ మనుష్యుని బంధించడానికి బయలుదేరియుండి వుండేవారు. ప్రవక్త తన కళ్ళ గంతులను విప్పివేశాడు. అతడు ప్రవక్తలలో ఒకడని అతని చూచిన వెంటనే గ్రహించి చలించిపోయాడు (41 వచనం). ఈ సమస్య అంతటికి అర్థమేమిటి? అహాబు అనుమానం వెంటనే వెల్లడి అయింది. వెంటనే ఆ ప్రవక్త యిలా అన్నాడు, "యెహోవా సెలవిచ్చునదేమనగా – నేను శపించిన మనుష్యుని నీవు నీ చేతిలోనుండి తప్పించుకొని పోనిచ్చితివి గనుక వాని ప్రాణమునకు మారుగా నీ ప్రాణమును, వాని జనులకు మారుగా నీ జనులును అప్పగింపబడుదురని" రాజుతో అనెను (42 వచనం).

ఇదంతా అహాబు ఎందుకు చేశాడు అనేదానికి కొంత కారణం ఉండియుంటుంది. ఎందుచేతనంటే, అతనెంతో "బిజీగా ఉంటూ అటు ఇటు తిరుగుచున్నాడు" – ఆ బిజీ అంతా కేవలం తన గురించి తానే ఆలోచిస్తూ దేవుని చిత్తానికోసం తాను వేచియున్నట్లయితే తనకేం లాభం దొరుకుతుంది? "అతని అరికాలు నేల కానసంత బిజీగా ఉన్నాడు" – అనే వాక్యం మనం కొంత లోతుగా ఆలోచించునట్లు చేస్తుంది. ఎందుచేతనంటే మన పరిస్థితి

అలాగేవుంది మనం కూడ అనేక పనులలో తలమునకలై అసలైన ప్రాముఖ్య విషయాన్ని విడిచి పెడుతున్నాం కదూ? ఈ మధ్య ఒకరెంతో వివేకంతో ఒక వాస్తవమైన మాట అన్నాడు, "ఈ రోజున మనం ఎదుర్కొంటున్న ఆత్మ రోగం ఆత్మ టి.బి. (T.B.): అంటే మరీ మరీ బిజీయో బిజీ (*TooBusy*)."

అహాబు మనసంతా వేరేదానిపై లగ్నం చేశాడు గనుక ఆ చిట్టచివరి (ఛాన్స్) అవకాశం కూడా పోగొట్టుకున్నాడు. ఈ కథంతా యిలా ముగిస్తు: "ఇశ్రాయేలురాజు మూతి ముడుచుకొనినవాడై కోపముతో షోమ్రోనులోని తన నగరునకు వచ్చెను" (43 వచనం).

## ముగింపు

20వ అధ్యాయానికి ముందు అహాబుకు అతడు పశ్చాత్తాపపడడానికిని దేవుని వైపుకు తిరగడానికి వెంటవెంటనే అవకాశాలు దొరికాయి. తర్వాత అతనికి మూడు చిట్ట చివరి అవకాశాలు యివ్వబడ్డాయి, అంటే బేస్ బాల్ (baseball) అనే ఆటలో గనుక యివ్వబడినట్లు. అది మొదటి దెబ్బ, రెండవ దెబ్బ, మూడవ దెబ్బ, అహాబుగారు (ఔట్) ఓడిపోయాడు!

మన దేవుడు కనికరముగల దేవుడు. ఆయన ఎంతో దయా కరుణగల దేవుడైనందువల్ల అహాబుకు ఒక ఛాన్స్ తర్వాత మరొక ఛాన్స్ యివ్వగల్గినాడు. ఎంతైనా సరే, ఒక సమయానికి దేవుని ఓర్పు కొనసాగలేదు.[32] అప్పుడు నీవు "ఓడిపోతావు," ఒక పనికిమాలిన బానిసను త్రోసివేసినట్లుగా (మత్తయి 25:30).

అహాబు జీవితంలో గనుక దేవుడు పనిచేసినట్లే మన జీవితాల్లో పనిచేస్తుంటాడు. ఆయన హృదయ వాంఛ ఏమంటే, తాను ప్రభువు అన్న సంగతి మనం బాగా గ్రహించాలని! నేను మిమ్మల్ని మరీ మరీ బ్రతిమాలుచున్నాను: దేవుని కృపను ఎన్నటికి త్రోసివేయవద్దు, ఎలాగైనా, దానిని అవకాశంగా తీసుకొనకు. బదులుగా, దానిని ప్రయోజనకరంగా తీసుకో.

నీవు ఆయనకు విధేయత చూపేవరకు నీకు ఎన్ని అవకాశాలు యివ్వబడ్డాయి? నీవెన్ని అవకాశాలను జారవిడుచుకున్నావు? నీవు గనుక మంచి అవకాశములను ఒకదాని తర్వాత ఒకటి పోగొట్టుకొంటువస్తున్నావు? ఇప్పటి అవకాశం నీకు ఒకవేళ ఆఖరిదేమో "ఆఖరి అవకాశమేమో" గమనించు స్నేహితుడా?

---

సూచనలు

[1]"బెన్హదదు" యిది ఒక వంశం పేరు. ఈ పేరు ఎంతో మంది అర్మేనియను (సిరియా) రాజులకు పెట్టబడుతుంది. కొంతమంది యిది బెన్హదదు I పేరు అనుకుంటారు. [2]వీరంతా బెన్హదదుకు సామంత రాజులై యుంటారు. వీరంతా సిరియా దేశంలో ఆయా పరిగణాలకు నాయకులుగా ఉంటున్నారు. [3]ఎంతోమంది వ్యాఖ్యాన కర్తలు ఇతను ఆ బెన్హదదు అని నమ్ముతున్నారు. [4]కొంతమంది ఈ అధ్యాయం బెన్హదదును ఒక మంచి వ్యక్తిగా కనబరుస్తున్నది అని నమ్ముతున్నారు. ఈ రచయిత ఆ వెలుగు కనుగొనలేక పోయ్యారు. [5]అహాబు ఉద్దేశం అదికాదు అని గ్రహించవలసి వస్తుంది. అహాబు "గాలీపీల్చుకునే గది" యిస్తానని అంగీకరించాడు అంటారు. బెన్హదదు ఏది కావాలని "తనకు పంపించాలని కోరుకుంటాడు దాన్ని పంపిచెదనని" అహాబు షరతులు చేశాడు. అది గనుక సత్యమైనట్లయితే ఈ షరతులకు అంగీకరిస్తూ అహాబు తన స్వభావాన్ని చూపించాడు. [6]బెన్హదదు మాటల్లో కొన్ని విభిన్న అర్థాలున్నాయని అర్థమవుతుంది, కాని యిది ఒక సహజమైన భావాన్ని యిస్తుంది. [7]"అతని ఆయుధము" అంటూ అనువాదకులు చేర్చినారు కాని వాస్తవానికి సందర్భమును బట్టి అదొక సమయోచితమైన ఊహ మాత్రమేనని అర్థం అవుతుంది. [8]లివింగ్ బైబిలు విడమరచి వివరణలో ఈ పదాన్ని అహాబు వాడిన దానికి ప్రత్యామ్నాయంగా కలుపుతుంది. [9]దీనికి హెబ్రీ పదం మనం భావయుక్తంగా చూచినట్లయితే స్వల్ప కాలిక వ్యవదిలో వారు నిర్మించిన నివాసాలు. పర్ణశాలల పండుగ కోసం సహజంగా

వారు వేసే గుడారాలు అని అర్థంచేసుకోవాలి. చెట్టుకొమ్మలతో నిర్మించుకునే తాత్కాలిక నివాసాలు. [10]Burton Coffman notes that Sam Houston used the same strategy to defeat Santa Ana in the battle of San Jacinto in *Commentary on 1 Kings* (Abilene, Tax.: ACU Press, 1993), 263.

[11]త్రాగుడువల్ల జరిగే నష్టాల గురించిన ఒక పాఠం ఉంది. [12]యిక్కడ కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చెప్పబడిన ఈ వాక్యం 232 మంది మరియు 7,000 మందికి కూడ చెందుతుందా అని. [13]బహుశ యితను తన దేహ సంరక్షకుడు. [14]బహుశ ఈ ప్రవక్త 13వ వచనంలో ప్రస్తావించబడిన ప్రవక్త అయ్యుండవచ్చు. [15]యిది లివింగ్ బైబిలు పద వివరణ. [16]యిక్కడ యివ్వబడిన సలహా ఏమంటే బెన్హదదు తన 32 రాజులను సర్వ సైన్యాధిపతులుగా నియమించిన వారి చేతుల్లో యుద్ధ యోధులను ఉంచాలని. గడచిన యుద్ధంలో ఈ ముప్పది యిద్దరు రాజులు భయకంపితులైయ్యారు అనడంలో సందేహం లేదు. ఒకడు రాజైనంతమాత్రాన యుద్ధానికి అర్హుడు అని అనడానికి వీల్లేదు. [17]పాఠమేమి చెబుతుందుంటే "వారు యుద్ధం చేయడానికి అఫెకునకు వెళ్లినారు." ఈ అఫెకు అనే పదం తరచుగా ఈ వాక్యభాగంలో వాడబడింది గనుక అది ఎక్కడ ఏ ప్రాంతంలో ఉన్నదో మనం సూచించలేము. అయినప్పటికి 23, 25 వచనాల్లో ఆ పట్టణం ఒక చదునైన సమ భూమిగల ప్రదేశంలా నిర్మించబడిందని తెలుసుకోవచ్చు. [18]యిది దేవుని ప్రవక్తను గురించి వివరించడానికి వాడబడిన మాట. రెండవ పదం, సిరియనుల మీద యుద్ధం చేసే సమయయంలో ఏ ప్రవక్తను గూర్చి ప్రస్తావించబడెనో ఆ ప్రవక్త, ఈ ప్రవక్త కాదు. యితడు వేరే వ్యక్తి. [19]29, 30 వచనాల్లో వాడబడిన సంఖ్యలు అవి సరైనవా లేదా చిహ్నాలుగ వాడబడినవా అన్న విషయంలో పండితులు వాదోపవాదాలు చేసుకుంటున్నారు. ఏదేమైన సరే 27,000 అనే సంఖ్య చిహ్నాలకు పరిమితమైయింది. సంఖ్యలు అంకెలు అనేవి వాస్తవాలు అని అంత యిదిగా మనం ఆలోచించేవని లేదు. ఈ సిరియ యుద్ధాలను గురించిన సెక్యూలర్ రికార్డ్స్ ఆ యుద్ధ సైన్యాలను మించిన సైన్యాలను కాచినట్లు తెలుపుతాయి. [20]చరిత్రలో ఈ విధానం ఎన్నోసార్లు అనుసరించారు; క్లైయాస్ యొక్క పుర జనులు ఎడ్వర్డ్ III ద్వారా పట్టణాన్ని స్వాధీనంలోకి తీసుకున్నప్పుడు చేసిందిదే.

[21]Victor Lloyd. [22]1 *రాజుల గ్రంథం మీద* కాఫ్‌మాన్ *వ్యాఖ్యానం* 268. [23]అతడు నిలుపుకోలేని ఒక వాగ్దానం (1 రాజులు 22:3). [24]యిది బహుశ దమస్కులో "వీధులు వేయడానికి" అంగీకారం లభించడం అన్న అర్థం వస్తుంది. అదే RSV అనువాదంలో, "నీకు నీవే స్వయంగా దమస్కులో బజార్లు నిర్మించుకోవచ్చు" అనబడుతుంది. [25]ఒక విషయం మాత్రం వాస్తవం: "సహోదరుడైన" అహాబు పట్ల బెన్హదదు పూర్తి ప్రేమను కనుపరచలేదు (1 రాజులు 22:31). [26]బహుశ సౌలు పదిమందికి కనబడేటట్టు అతని ట్రోఫి (బహుమతిని) చూపిస్తూ తన శక్తి సామర్థ్యాలు ఎలాంటివో కనబరచినాడు. [27]యిక్కడ సౌలు అగగును శిక్షించకుండ విడిచి పెట్టడానికి అహాబు బెన్హదదును చూచి చూడనట్టు ఉండడానికి చాలా సమాంతర పోలికలు కనిపిస్తున్నాయి. [28]మరో మూడవ పదం "ప్రవక్త" అనేది ఈ కథలో వాడబడింది: "అంటే ప్రవక్తల కుమారుల్లో ఒకడు" అని అర్థం. "ఫలానివాని కుమారుడు" అనేది హెబ్రీ ఉచ్చారణ అంటే దాని అర్థం. ఆ స్వభావంలో పాలుపొంపులు కలిగియుండడం "ప్రవక్త కుమారుడు" అనేది "ప్రవక్త" అని చెప్పబడటం. చరిత్రకారుడు జోసీఫస్ మరియు యితర రచయితలు ఆ ప్రవక్త మీకాయా అయ్యుండవచ్చని నమ్ముచున్నారు, అతన్ని యింకా రెండు అధ్యాయాల తర్వాత కలుసుకోబోతున్నాం (1 రాజులు 22:8ff.). [29]హెబ్రీ వాక్య భాగం ప్రకారం "కళ్ళమీద కప్పుకొనియుండటం" అని అర్థమిస్తుంది. యిక్కడ KJV ప్రకారం "బూడిద" అని అనువాదం ఉంది. కళ్ళకు గంత కట్టుకోవడం ఎవరూ గుర్తించలేకుండ మరుగు పరచుకోవడం అని వాస్తవంగా ఆలోచించవచ్చు. [30]యిక్కడ ప్రవక్త గాయపరచబడినాడు, కాని అది యుద్ధంలో కాదు. 35 నుండి 37 వచనాల వరకు చూచినట్లయితే ప్రవక్త తనను కొట్టమని యితరులను అడిగే గంభీరమైన కథను మనం చూస్తాం.

[31]2 సమూయేలు 12. [32]తర్వాత పాఠము చూడుము.

## దృశ్య సాధనాల-నోట్స్

మూడు చెక్క బిళ్ళలు తయారుచేసుకో అవి అందరికి కనబడునట్లు బల్లమీద పెట్టుము. ఈ మూడు అహాబు యొక్క మూడు అవకాశాలు. ఈ విషయాన్ని అందరికి చెప్పుము అహాబు యొక్క *ఆఖరి* అవకాశము అని. ఒక్కొక్క దాని ఎత్తి చూపించుచు వారి దృష్టిని ఆకర్షించు, "మూడు బిళ్ళలు లేదా నీవు ఔట్," అంటూ ఆటకు సంబంధించిన పదాన్ని వాడుకొనుము (బేస్‌బాల్ ఆటకు సంబంధించినవి) వీలయితే బేస్ బాల్ ఆట ఆడినట్లు వారి ముందు విన్యాసాలు చేసి ఆసక్తి కలిగించుము.

## పాఠం యొక్క సంక్షిప్త వర్ణన

**పరిచయం**

A. ఒకే ఒక్క అవకాశం అని ఆలోచిస్తే అది మనలను ఎంత భయకంపితులనుగా చేస్తుంది! మన పాఠం కూడ "అహాబునకివ్వబడిన ఆఖరి అవకాశం."
   1. ఏలీయా అహాబు మీద పూర్తిగా ఆశలు వదులుకున్నాడు (19వ అధ్యాయం); అహాబుకు మరో అవకాశం యివ్వడానికి అతడు యిష్టపడలేదు.
   2. అహాబుకు దేవుడు మరో అవకాశాన్ని యిచ్చాడు - వాస్తవానికి, ఒక్క అవకాశం మాత్రమే కాదు, మూడు "చివరి అవకాశాలు." "ఎంతటి ఆశ్చర్యమైన కృప."

B. 1 రాజులు 20వ అధ్యాయములో దేవుడు సిరియనుల మీద అహాబు మరియు ఇశ్రాయేలీయులకు విజయాన్నివ్వడానికి పనిచేయడం చూస్తున్నాము.
   1. దేవుడు తను ఏర్పరుచుకొనిన ప్రజలను సంరంక్షించుకోడానికే అలా చేశాడనడంలో ఏలాంటి సందేహం లేదు.
   2. 13 మరియు 28 వచనాలు దేవుని హృదయంలో వేరే ఉద్దేశం ఉందని తెలుపుతున్నాయి: కఠిన హృదయుడైన అహాబుతోను అతని అనుచరులతోను ఆయనే నిజమైన దేవుడని గ్రహించేలా దేవుడు రెండువ ప్రయత్నం చేశాడు.

### I. అహాబు యొక్క మొదటి అవకాశం (20:1-21)

A. బెన్హదదు, సిరియా రాజు సమరయ పట్టణం సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాడు (1-12 వచనాలు).
   1. సమరయను ఆక్రమించడం అనేది చాలా దీర్ఘకాలికమైనది; అహాబు ఏ షరతుకైనా అంగీకరించడానికి సంసిద్ధంగా ఉండి యున్నాడని చూడగలం (గమనిక 2 రాజులు 6:24ff. భాగంలో బెన్హదదు పట్టణాన్ని పట్టుకోవడంలో ఎంత హింసాకాండ జరిగిందో చదవండి).
   2. బెన్హదదు తన మొదటి షరతును తెలిపాడు: "నీ వెండి నీ బంగారము; నీ భార్యలు పిల్లలు అంతా నాకే" (3 వచనం). అహాబు అంగీకరించాడు (4 వచనం). మరి రాజు తన గౌరవ ప్రతిష్ఠలను, భార్య పిల్లలను పట్టపు రాణులను చివరకు తన సింహాసనాన్నే ఫణంగా పెట్టాడు.
   3. బెన్హదదు తన షరతులను మార్చడం గమనించిన అహాబు సలహాదారులు కొంత ఎదుర్కోమన్నారు, ఒప్పుకోవద్దన్నారు. అహాబు అంగీకరించనప్పుడు బెన్హదదు ఆ పట్టణాన్ని సర్వనాశనంచేయ తలపెట్టాడు.

B. దేవుడే సర్వశక్తిగల ప్రభువని అహాబు గ్రహించునట్లుగా దేవుడు వెంటనే జోక్యం చేసుకున్నాడు (13 వచనం). అహాబు గ్రహించి దేవునిని ఒప్పుకోడానికి మరియు మారు మనస్సు పొందడానికి యిది మొదటి అవకాశం.
   1. ఏలీయా గాక మరొక ప్రవక్త ఇశ్రాయేలులో ఉన్నాడు (13, 22; మరియు

28, 35 వచనాలు చూడు). ఆ కర్మెలు పర్వతం మీద ఏలీయా సాధించిన అఖండ విజయాన్ని చూచి ఆ ప్రవక్తలంతా స్పందించి, ధైర్యంతో నిండి పోయి ఉండియుంటారు.

2. స్థానిక నాయకుల క్రింద పనిచేసే 232 మంది (ఏలాంటి యుద్ధనిపుణతలేని యువకుల చేత) ఈ ముట్టడి పోరాటం నడిపించబడింది. వీరిని 7000 మంది ఇశ్రాయేలు కాల్బలము అనుసరించింది.
3. బాగా కుతికలదాక త్రాగిన మత్తులో ఉన్న బెన్హదదు జారి చేసిన ఆజ్ఞలకు, అతని సైనికులు చావును ఎదుర్కొనవలసి వచ్చింది.
4. అహాబు మరలా ఒక్క సారి పట్టణమంతా కలియజూడడానికి వచ్చాడు (21 వచనం). ఏదేమైనప్పటికి, యెహోవా దేవుడు అని అతడు అంగీకరించలేదు. యిక్కడ మొదటి అవకాశం జారిపోయింది.

## II. అహాబు యొక్క రెండవ అవకాశం (20:22-30)

A. ఒక సంవత్సరం తర్వాత ప్రవక్త చెప్పినట్లుగా యిక్కడ సిరియావారు ఇశ్రాయేలుపైకి మరలా దండెత్తారు (22-27 వచనాలు).
   1. ఇక్కడ సిరియావాళ్ళ యుద్ధ వ్యూహం కేవలం సమ పల్లపు భూమిపై ఇశ్రాయేలీయులతో యుద్ధం చేయాలని. అంతేగాని సమరయ చుట్టూ ఉన్న కొండలపై, శిఖరాలపై కాదు.
   2. సిరియా సైన్యాలు దేశానంతా నింపివేశారు, ఇశ్రాయేలీయుల సైన్యాలయితే “రెండు చిన్న మేకల మందల్లా” ఉన్నారు (22 వచనం). అంటే తప్పక అపజయం పాలవతారు అన్నట్టుంది.

B. దేవుడు మరలా జోక్యం చేసుకున్నారు. తాను విశ్వానికంతటికి దేవుడనని చూపించుకోడానికి ముఖ్యంగా తాను నిజమైన దేవుడనని అహాబు తెలుసుకోడానికి (28 వచనం). ఈ రెండవ అవకాశం అహాబుకివ్వబడినది.
   1. అచ్చెరు కలిగించే విజయం లభించింది (29, 30 వచనాలు). అతని సైన్యం ఓడిపోయింది, నాశనమయింది. ఆ పట్టణములో ఒక చిన్న గదిలో పిరికిపందలా బెన్హదదు దాగియున్నాడు, అతన్ని దేవుడు అహాబు హస్తాలకు అప్పగించాడు.
   2. ఇంత జరిగిన ఈ గొప్ప విజయమంతటి వెనుకనున్న శక్తిగల దేవుని గ్రహింపలేదు. యిక రెండవ అవకాశం కూడ చేయిదాటిపోయింది.

## III. అహాబు యొక్క చివరి అవకాశం (20:30-43)

A. అహాబుకివ్వబడిన చివరి అవకాశమేమంటే, బెన్హదదుతో ఏంచేయాలి అనే విషయం దేవునితో సంప్రదించుట. అంతేగాక ప్రభువు యొక్క వాక్కు ఏమైయుంటుందో చూద్దామని ఆగలేదు (నోట్ 1 రాజులు 22:4), అహాబు బెన్హదదును ప్రశంశలతో బిరుదులతో ముంచెత్తాడు (30-34 వచనాలు).

B. యిక అహాబుకు మరో ఛాన్సు లేదు (35-43 వచనాలు)!

1. ఖైదీని విడిచి పెట్టడం గురించిన కథను ఒక ప్రవక్త అహాబుకు తెలియజేశాడు. (ఇది 2 సమూయేలు 12:1-4లో నాతాను రాజైన దావీదుతో చెప్పిన ఉపమానమువలె ఉన్నది). అప్పుడు ఆ ప్రవక్త దాని భావాన్ని చెబుతూ అహాబు నీ గురించే మాట్లాడుచున్నాను, నీవు ఆ దొంగ బెన్హదదును వదిలిపెట్టినవాడవు అంటూ చెప్పినాడు. అహాబు బెన్హదదును విడిచిపెట్టినందుకు అతని ప్రాణానికి ముప్పువాటిల్లినది (42 వచనం).
2. అహాబు తన చిట్టచివరి అవకాశాన్ని కూడ పోగొట్టుకున్నాడు!

**ముగింపు**

A. అహాబు జీవితంలో ఎలా పనిచేశాడో అలాగే దేవుడు మన జీవితాల్లో కూడ పని చేస్తాడు. అతని ఉద్దేశం ప్రతి సంఘటనలో, పరిస్థితిలో ఆయన తానే ప్రభువని మనకు గుర్తు చేయడమే!

B. తానే నిజమైన దేవుడని గ్రహిస్తూ ఎంతో విధేయతతో ఆయన వద్దకు మనం రావాలని దేవుడు మనకు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం యిస్తున్నాడు. కొన్ని సమయాల్లో ఆయన ఓర్పు తగ్గిపోతుంది. ఆయనకు విధేయుడవడానికి ఎన్ని అవకాశాలు నీవు పొందినావు? నీవు ఆ అవకాశాలు ఒకదానివెంట ఒకటి నిర్లక్ష్యం చేసియున్నట్లయితే జాగ్రత్త, ఒకవేళ *నీకిది* “ఆఖరి అవకాశమేమో” సుమా!

---

## విధేయతపై ఉద్దేశపూరిత గంభీరమైన పాఠము
## (1 రాజులు 20:35-37)

అరాము రాజైన బెన్హదదును అహాబు విడుదల చేసినప్పుడు ఒక ప్రవక్త అతన్ని ఎంతో నిందించాడు ఎందుకంటే “బెన్హదదును సర్వనాశానానికి దేవుడు ఉద్దేశించాడు కాబట్టి” (1 రాజులు 20:42). అహాబుతో ప్రవక్త తలపడడాన్ని చదివేముందు వరుసగా ఒకదానివెంట ఒకటి జరిగిన సంభవాలను 1 రాజులు 20:35-37లో మనం చూద్దాం:

> అంతట ప్రవక్త శిష్యులలో ఒకడు యెహోవా ఆజ్ఞచేత తన చెలికానితో - నన్ను కొట్టుమనగా అతడు అతని కొట్టుటకు ఒప్పకపోయినప్పుడు అతడు - నీవు యెహోవా ఆజ్ఞకు లోబడకపోతివి గనుక నీవు నన్ను విడిచిపోగానే సింహము నిన్ను చంపునని అతనితో చెప్పెను. అతడు వెళ్లి పోగానే సింహమొకటి అతనికి ఎదురై అతనిని చంపెను. తరువాత మరియొకడు అతనికి కనబడినప్పుడు అతడు- నన్ను కొట్టుమనగా అతడు అతని కొట్టి గాయపరచెను.

తనను కొట్టమని ఈ ప్రవక్త యిద్దరు మనుష్యులతో ఎందుకన్నాడు? ఆ రాజుకు తను చెప్పిన కథనం పట్ల నమ్మకం కల్గించాలని ఒకవేళ అలా చేశాడా? యిది అవసరం లేదని తెలుస్తుంది. ఒక గాయానికి కట్టు కట్టుకోవడం అనేది ఆ గాయాన్ని కనబడకుండ కప్పిపుచ్చుకోడానికి గాని, అతడు చర్మం కనబడకుండ దాచుకోడానికి కాదు, మరి యిద్దరు మనుష్యులు తనను

కొట్టాలని ఎందుకు అడిగినాడు. మొదటి వ్యక్తి తనను కొట్టనందువల్ల భయంకర పరిణా మాలు ఎందుకు ఎదురయ్యాయి?

దీనికి సమాధానం రెండు విషయాల్లో మనకు దొరుకుతుంది. మొదటిది, "దేవుని వాక్యమువలన జరిగింది" (35, 36 వచనాలు). రెండవది, ఈ విషయం ఎందుకు నమోదు చేయబడివుందంటే, యిది జరగడానికిగల కారణం అందరూ దాని గురించి తెలుసుకోవాలని. యిది అహాబుకు, ఇశ్రాయేలు ప్రజలకు, చివరకు మనకు కూడ నేర్చుకోదగిన పాఠము.

యిక్కడ రెండు వచనాల్లో ఉన్న లోతును అహాబు యొక్క పాపాన్ని మనం గ్రహించాలి. బెన్హదదును అహాబు వదలిపెట్టినాడు అనగానే "అది చాలా మంచిపని, అది ఎంతో కరుణ దయతో కూడిన విషయం" అంటూ అభినందిస్తాం. యిదే రీతిగా ఒక వ్యక్తి కొట్టడానికి నిరాకరించాడు అనగానే "అతనెంతోమంచి పని చేశాడు అది మానవతా స్వభావంతో చేశాడు" అంటూ స్పందిస్తాం. మనం పాఠ్యభాగాన్ని సూక్ష్మంగా చూస్తే యిక్కడ అహాబు మరియు ఈ మనుష్యుడు దేవుని చిత్తానికి అవిధేయులైనారు అని తెలుస్తుంది. దానికి కారణంగా వీరిద్దరు చావవలసియున్నారు (36, 42 వచనాలు)!

ఈ గంభీరమైన సంఘటన అనేక పాఠాలను మనకు బోధిస్తుంది: (1) నేను ఒక తీర్మానాన్ని చేసేటప్పుడు "నేను ఆలోచించేది సరైనదా?" కాని ఈ విషయంలో "దేవుని చిత్తమేమైనా కలదా" అని మనం ప్రశ్నించుకోవాలి? (2) ఏలాంటి ఎదురు ప్రశ్నలేకుండ మనం దేవుని వాక్యానికి విధేయులమవ్వాలని, ఒకవేళ అది మన సహజ పరిజ్ఞానానికి విభిన్నంగా ఉన్నప్పటికి ఫర్వాలేదు. (3) దేవుని పక్షంగా మాట్లాడే ఏ ప్రతినిధియైనా పర్వాలేదు అతని మాటలు మనం అంగీకరించక పోయినట్లయితే దేవునికి కూడ అవిధేయులమైనట్టే. (4) దేవుని మాటలకు మనం విధేయులం కానట్లయితే, దేవుడు దాన్ని అంత చులకనగా తీసుకోడు సుమా. దాని ద్వారా భయంకరమైన పరిణామాలు ఎదురవుతాయి సుమా!

అదేవిధంగా ప్రవక్తను కొట్టడానికి వచ్చిన మనుష్యులు కూడ ప్రవక్తలే (వచనం 35 హెబ్రీ భాషాంతర అర్థం "పొరుగువాడు" లేక "సహచరుడు" అని). కాబట్టి యిదంతా ప్రభువు వాక్యానికి విధేయత చూపక పోవడంవలన వచ్చే పర్యవసానాలను మనకు వివరించడానికి, తద్వారా వచ్చే భయంకర శిక్ష ఎలాంటిదో చెప్పడానికి సహాయపడుతుంది. యిక్కడ ఈ వాక్య భాగాల్లో దీనికి సంబంధించిన విషయాలెన్నో ఉన్నాయి (పోల్చు 1 రాజులు 13:24 మరియు 20:36).

యిక్కడ 30వ వచనం నుండి 43వ వచనం వరకు ఎంతో గంభీరమైన సందేశం ఉంది. దేవుని ఆజ్ఞలు మనకు అర్థమైనా పూర్తిగా అర్థం కాకపోయినా మనం దేవునికి విధేయులమవ్వాలి.[1]

---

సూచన

[1]For further study, see J. Hammond, "1 Kings," in *The Pulpit Commentary*, vol. 5, *1 and 2 Kings*, ed. H. D. M. Spence and Joseph S. Excell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1962), 490-91.